

18 వ వసంతంలోకి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 28 మార్చి 2025 పేజీలు 9


# అక్రమ నిర్మాణాలే ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు

## ప్రశాంతంగా దోపిడీ



- వివాదాస్పదంగా మారుతున్న టీపీఎస్ ప్రశాంతి వ్యవహారం
- అక్రమ నిర్మాణాలే ధనార్జన
- దీర్ఘకాలికంగా తిష్ఠ
- షటిల్ సర్వీస్‌లతో కాలయాపన
- కూల్చివేతలు అంటే తెలియని టౌన్ ప్లానింగ్



కుత్బుల్లాపూర్, మార్చి 27 ( మేజర్ న్యూస్): స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ లో అక్రమ నిర్మాణాల రాజ్యం సాగుతుండగా సంబంధిత శాఖ టౌన్ ప్లానింగ్ శాఖకు కాసుల వర్షం కురిపిస్తుంది. ఏళ్లుగా ఇక్కడే తిష్ఠ వేసిన టీపీఎస్ ప్రశాంతి సిబ్బందిని పెట్టీ ప్రశాంతంగా వసూళ్లకు పాల్పడుతోంది. ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నా ఇక్కడి కమిషనర్లు కిమ్మనడం లేదు. వారిని బహుమతులతో వలలో వేసుకుని కాలయపన చేస్తూ అందిన కాడికి దోచుకుంటుంది. ప్రభుత్వాలు మారినా అమ్మగారు మాత్రం ఇక్కడి నుండి వెళ్ళనంటోంది.

**రెండున్నర ఏళ్ల సర్వీస్ – వందల్లో అక్రమ నిర్మాణాలు :**

2022 సెప్టెంబర్ నెలలో నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో టీ పీ ఎస్ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంతి అనతి కాలంలోనే వసూళ్ళ రాణిగా మారింది. అక్రమ నిర్మాణాలే ఆమెకు ధనార్జన అని చెప్పవచ్చు. ప్రశాంతి విధులు నిర్వహించిన రెండున్నర ఏళ్లలో నిజాంపేట్ కార్పొరేషన్ లో 300 పైగా అక్రమ నిర్మాణాల వెలిశాయి. ఏ ఒక్క నిర్మాణం పై మచ్చుకైనా ఉక్కుపాదం మోపింది తెలియదంటే ఎంతలా వసూళ్లు చేసిందో వేరే చెప్పనవసరం లేదు.

**సంవత్సరానికి 50 లక్షలు దండగ..**

నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు గాను కార్పొరేషన్ లో ఓ డీసీ ఏం వ్యాన్, 10 మంది కూల్చివేసేందుకు సిబ్బందిని కార్పొరేషన్ హైర్ చేసింది. ఇందుకు గాను ప్రతి సంవత్సరం కార్పొరేషన్ సదరు కాంట్రాక్టర్ కు 50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అక్రమ నిర్మాణాలను అదుపు చేయడం, అవసరమైతే ఆజ్ఞల ప్రకారం కూల్చువేసేందుకు

మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమం 'కాంగ్రెస్' తోనే సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ :అభివృద్ధి, సంక్షేమం అనేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురు వారం మల్కాజిగిరి లోని తన క్యాంప్ కార్యా లయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని భరోసానిచ్చారు. బీసీ కులగణనను చేపట్టి, రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచిందని ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన

మిగతా 2లో

## సెర్ప్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలి

### రూరల్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ధాన్యం కొనుగోలు,పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్,పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాలవల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌నుంచి సెర్ఫ్ సీ.ఈ.ఓ. దివ్యతో కల్సి అన్ని జిల్లాల కలెక్టర్లు, డి.ఆర్.ఓ.లు,ఆర్డీవోలు,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.కె.పి.ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని,కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను సమీక్షించాలని,కమీషన్ మొత్తాన్ని 10శాతం జిల్లా సమాఖ్యలు,90శాతం గ్రామ సమస్యలకు వెళ్ళేవిధంగా జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ బ్యాగుల సమీకరణ చేయాలని,భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాలద్వారా గోడౌన్లతోపాటు రైస్ మిల్లులను ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున

మిగతా 2లో



## ఓటిఎస్ ద్వారా ఆస్తి పన్ను చెల్లింపుకు నాలుగు రోజులే గడువు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి కల్పించిన వన్ టైమ్ స్కీమ్ () పథకానికి ఇంకా నాలుగు రోజులే గడువు ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 31లోపు బకాయి ఉన్న ఆస్తిపన్నును చెల్లించి, ఓటిఎస్ ద్వారా వడ్డీ పై 90 శాతం పన్ను రాయితి పొందాలని సూచించారు. ఆస్తిపన్నును ఆన్లైన్, సిటీజన్ సర్వీస్ సెంటర్లు, ఈ-సేవా కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని, సర్కిల్ ,హెడ్ ఆఫీస్ లో ఉన్న సిటిజన్ సర్వీస్ సెంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పనిచేస్తాయని ఆయన తెలిపారు.

మిగతా 2లో



# సెర్ప్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :** ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నెంబర్ల,సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్‌లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని ,సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రుల్లో అవసరమైన మౌళిక వసతుల కపల్నకు తగిన ప్రతిపాదనలు పంపించాలని,సదరం క్యాంపులు డేటాను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సదరం క్యాంపులల్లో మౌళిక సదుపాయాలతోపాటు పౌర సదుపాయాలను పెంచాలని,వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్ను జాబితాలో తీసివేయడం,భాగస్వామికి తగిన అర్హత ఉన్నట్లయితే పెన్షన్‌ను మంజూరి చేయడం,ఒక కుటుంబంలో ఒకరికే పించన్‌ఉండేలా చూడాలన్నారు. శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లు తొలగించడం వంటివిఎం.పి.డి.ఓలద్వారా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలనచేసిన తర్వాతనే తగిన నిర్ధారణకు రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలద్వారా ప్రతి జిల్లా,నియోజకవర్గం,మండల కేంద్రాల్లో పెట్రోల్ బంక్‌లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెంట్రోల్ బంక్‌ల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించినట్లే,మండల,నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకులవద్ద రెస్టారెంట్,మాల్స్‌ను నిర్వహించాలని ,భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తిబజార్‌వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు.సాధారణ జీవిత భీమా,ప్రమాద భీమాలపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య వివిధ అంశాలపై జిల్లా



కలెక్టర్లకు తగిన సూచనలు,సలహాల ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,ఎ.ల్.డి.ఎం. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం'కాంగ్రెస్' తోనే సాధ్యం




**మొదటి పేజీ తరువాయి :** 6గ్యారెంటీ హామీ పథకాలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోవిజయవంతంగా అమలు జరుగుతున్నా యని, ఆ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేదకు చేరేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాజ్యాంగ పరిరక్షణను వివరిస్తూ.. వీటిని ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని మైనంపల్లి హన్మంతరావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఎ ఫహీం, పిసిసి జనరల్ సెక్రెటరీ భాస్క ర్, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షు డు వెంకటేష్ యాద వ్, నాయకులు బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రవీణ్, వినోద్ యా దవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఉమేష్ సింగ్, నయీమ్ ఖాన్,ఫరీద్, ఇస్తారి, ఆశ, ప్రభ,రోజా రమణి, శారద,లాస్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకనుగుణంగానే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాం

## • శ్రీరామ్ యాదవ్ ఆరోపణలు అవాస్తవం • చిన్మయి మార్గ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెల్లడి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తాము నిబంధ నలకు అనుగుణంగానే ఇండ్ల నిర్మాణాలు చేపట్టినట్టు మిర్జాలగూడ చిన్మయి మార్గ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము రోడ్డు ఆక్రమణకు పాల్పడి నిర్మాణాలు చేప ట్టామని కాలనీకి చెందిన శ్రీరామ్ యాదవ్ ఆరోపణలు అవాస్తవమన్నారు. మల్కాజిగిరిఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాముయాదవ్ లపై, ఆయన చేసిన ఆరోపణలను కాలనీ సభ్య లు తీవ్రంగా ఖండించారు. అసోసియేషన్ పేరు మీద గతంలో శ్రీరామ్ యాదవ్ కాలనీ వాసులను డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడినందుకు ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పారు. అప్పటినుంచి ఆయనను అసోసియేషన్ నుంచి బహిష్కరిం చామని వారు చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కాలనీలో రోడ్డు ఆక్రమణకు గురైనట్టు, హైడ్రా, జిహెచ్ఎంసి కి తప్పుడు ఫిర్యాదులు చేశాడని మండి పడ్డారు. అధికా రులకు పూర్తి ఆధారాలతో వివరణ ఇచ్చామ ని వారు చెప్పారు. కాలనీలో డ్రైనేజీ,ముంపు సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని తాము అధికారులకు విన్నవించినట్టు వారు చెప్పారు. తన స్వార్థం కోసం శ్రీరామ్ యాదవ్, అధికారులపై, ప్రజాప్ర తినిధులపై చేస్తున్న ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని వారు హితవు పలికారు. తమదే అసలైన అసోసియేషన్ అని, తమ అసోసియేషన్ పేరు వాడుకుంటున్న శ్రీరామ్ యాదవ్ పై పోలీసులకు ఫిర్యాదు చేయను న్నట్టు వారు చెప్పారు. భవిష్యత్తులో రోడ్డు వెడల్పు, ఇతర అభివృఎద్ధి కార్యక్రమాలకు తాము అందరం అధికారులకు సహకరిస్తా మని చిన్మయి మార్గ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్పష్టం చేశారు .

## ఆన్‌లైన్‌ద్వారా నకిలీ ఉత్పత్తులను అమ్ముతూ మోసగిస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆన్‌లైన్‌ద్వారా నకిలీ ఉత్పత్తులను అమ్ముతూ,పలువురిని నిండా మోసగిస్తున్న ఓ నిందితుడిని నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,అతనివద్దనుంచి ఐదు మొబైల్ ఫోన్లు,నాలుగు బ్యాంక్ పాస్ బుక్కులు,8 బ్యాంకు చెక్కులు 16 డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....నగరానికి చెందిన ఓ వ్యక్తి తనకు కొందరు సైబర్ మోసగాళ్లు నకిలీ రాబిట్ బ్లడ్ హెయిర్ ఆయిల్ ఇచ్చి నిండా మోసగించాడని నగర సైబర్ క్రైమ్ పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేయడంతో, సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి,విచారణను చేపట్టారు. ఈ విచారణలో ఏ-1 మధ్యప్రదేశ్ రాష్ట్రం ఉజ్జయిన్‌కు చెందిన విశేష్ అహుజా (21),ఇతను నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి,ఒరిజినల్ బ్రాండ్‌గల ఓ కంపెనీ ఎం.డి.తో కుమ్మక్కుఅయి,నకిలీ ఆయిల్‌ను ప్రముఖ బ్రాండ్ కంపెనీ ఆయిల్‌గా నమ్మించి, నిండా మోసగిస్తున్నట్లు,ఇతనితోపాటు ఏ-2,ఏ-3లుకూడ భాగస్వామ్యం అయ్యారని,ఇప్పటికే ఏ-2,ఏ-3 నిందితులను అరెస్టుచేసి, రిమాండ్‌కు పంపించడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ కేసులో తప్పించుకున్న ఏ-1ను తమ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, అతన్ని అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి.తెలిపారు. ఈ దాడి కేసును ఏ.సి.పి. శివ మారుతి పర్యవేక్షణలో,ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాద్‌రావు, ఎస్.ఐ. సిహెచ్.విజయ్,పి.సి.లు బి. రవిశంకర్,జి. వేంకటేష్,కె. సాగర్‌లు ఛేధించడంలో ఎంతో కీలకపాత్రను పోషించారు.

# ఓటిఎస్ ద్వారా ఆస్తి పన్ను చెల్లింపుకు నాలుగు రోజులే గడువు

**మొదటి పేజీ తరువాయి :** అలాగే ఇంటి వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు కూడా నేరుగా ఆస్తిపన్ను చెల్లించి, రాయితితో కూడిన రశీదులను పొందాలన్నారు. అంతే కాకుండా ఆన్ లైన్, మైజిహెచ్ఎంసి యాప్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. బకాయి ఉన్న ఆస్తి పన్ను పై 90 శాతం రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. పన్ను చెల్లించిన వారు నగర అభివృఎద్ధికి దోహద పడిన వారవుతారని కమిషనర్ కోరారు.

## అక్రమ నిర్మాణాలే ధ్యేయంగా

# టౌన్ ప్లానింగ్ అధికారులు





**మొదటి పేజీ తరువాయి :** డిమొలేషన్ వెహికిల్, సిబ్బంది రెడీ గా ఉంటారు. కానీ ప్రశాంతి బాధ్యతలు చేపట్టిన రెండున్నర ఏళ్లలో వెళ్ళ మీద లెక్క పెట్టే కూల్చివేతలు నిజాంపేట్ కార్పొరేషన్ లో కూల్చివేతలు జరిగాయంటే అమ్మవారి వసూళ్ళ వ్యవహారం ఏ రీతిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా కలెక్టర్, సీ డీ ఏం ఏ అధికారులు, విజిలెన్స్ శాఖ, ఏసీబీ నజర్ పెట్టి టీ పీ ఎస్ ప్రశాంతిపై చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను కఠినంగా శిక్షించాలి

## ఉమా మహేష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఐ కుతుబుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. గురువారం గాజులరామారం లోని సర్వేనెంబర్ 305, 307లలో ఉన్న క్వారీలను కబ్జాదారులు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా రాత్ర, పగలు అని తేడాలేకుండా టిప్పర్లను పెట్టి చదును చేస్తున్నారని, వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నాయకత్వం మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రా అధికారులు అక్రమంగా డ్రంప్ చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేశారని తెలిపారు. అయినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగకముందే మళ్లీ రాత్ర పగలు అని తేడా లేకుండా రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని, ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే మరణించే పరిస్థితి కూడా ఉన్నదని తెలిపారు. అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిప్పర్లు వాటి వీడియోలను, టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపరచడం జరిగింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలను ఎనిమిది గంటలకు పైబడి పనులు చేయించుకుంటూ పనికి తగిన జీతం ఇవ్వకుండా గౌరవ వేతనం, ఫిక్స్ వేతనం అంటూ దాటవేస్తూ కాలం గడువుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో గురువారం కోటీలోని డిహెచ్ క్యాంపస్ లో ఎన్ హెచ్ ఎం చీప్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ పద్మజాను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫలితాల ఆధారిత పారితోషికంగా నియమించుకున్న ఆశలను ప్రస్తుతం ఎనిమిది గంటల పైబడి విధులు చేయించుకుంటున్నారని, సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు సామాజిక భద్రత లేకుండా ఉన్నదని ఆవేదన చెందారు. నిబంధనల ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయాల్సి ఉన్న అమలు చేయకుండా పనులు మాత్రం చేయించుకుంటూ జీతాలు చెల్లించే విషయంలో దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని వారు అధికారులకు తెలియజేశారు. వివిధ ప్రోగ్రాముల సందర్భంగా ఇచ్చే డబ్బులను సైతం పి ఎస్ సి లెవెల్ మెడికల్ ఆఫీసర్ లే తీసుకుంటున్నారని . అధికారుల వేధింపుల్ని ప్రభుత్వం మోసాలని ఎండగట్టేందుకు భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కనీస వేతనం రూ. 26000 అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలని, ఆశ కార్యకర్తలకు పోటీ పరీక్షల్లో వెయిటేజ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. మరణించిన ఆశాస్థానంలో వారి కుటుంబీకుల్ని డ్యూటీలోకి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా అధికారులకు మెమోరండంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణకుమారి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఎన్ కవిత, కే రజిత, ఏం సబితా, రేణుక, కవిత, ఉపేంద్ర, అనిత, ఉమా, రమా తదితరులు పాల్గొన్నారు

# జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల, గెలుపు మహా ధర్నాలో బి.సిలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

## మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం

హైదరాబాద్ / మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా జరగ నున్న జనాభా లెక్కల్లో సమగ్ర మైన కులగణన నిర్వహిచాలని, తెలంగాణ బి సి సంక్షేమ సంఘం. అధ్యక్షులు. మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో విద్య,ఉద్యోగ, స్థానిక రంగాలలో, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో 42%రిజర్వేషన్లను తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని. ఆయన డిమాండ్ చేసారు.బీసీ 42%రిజర్వేషన్ బిల్లును, 9వ షెడ్యూలు లో చేర్చాలని, రాబోవు భారత ప్రధాని రాహుల్ గాంధీ అద్వర్యంలో, బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలలో, రాజకీయ రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, జరుగనున్న ఢిల్లీ ధర్నా కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్రం నుంచి, అన్ని బీసీ సంఘాలు పాల్గొనాలని పిలువు నిస్తున్నామని, కొందరు బీసీ నాయకులు మా ఆధ్వర్యంలో లోనే ఈ కార్యక్రమం జరుగుతున్నదని తప్పుడు ప్రచారం జరుగుతోందని, దాన్ని ఎవ్వరు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, బీసీ సంఘాలు,బీసీ నాయకులు అందరు జంతర్ మంతర్ ఏప్రిల్ 2 న పాల్గొని విజయవంతం చేయాలని మేకపోతులు విజ్ఞప్తి చేశారుకార్యక్రమంలో ,ఓరుగంటి వెంకటశం గౌడ్. జాతీయ ఓబీసీ జాక్ చైర్మన్,సరికొండ రామ కృష్ణం రాజు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం,,దేశగౌని సాంబశివ గౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ ఉద్యమ వేదిక, అల్లం పల్లి రామకోటి ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,శివకుమార్ అధికార ప్రతినిధి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం,



బిమాగౌని సౌజన్య బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు,బెక్కం వెంకట్ ఎంబీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఆనంతుల రామ్మూర్తి గౌడ్ యువజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు,ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, గిరగాని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ల పోరాట సమితి అధ్యక్షులు,కాడబోయిన మల్లేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, కొండ పల్లి రజిత పటేల్ బీసీ మహిళ సంఘం, వులియగారి సరితా ముదిరాజ్,పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,పర్వతగిరి విజయ్ కుమార్ బహుజన బీసీ సంఘం అధ్యక్షులు,శివ కుమార్ తెలంగాణ ఉద్యమ కారులు, తదితరులు పాల్గొన్నారు.

# .. ఆరోగ్య తెలంగాణలో భాగస్వాములు కావడమే లక్ష్యం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా నొవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద మహవీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ , నిజాం మెడికల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్ లకు రూ. 120.80 లక్షల విరాళాన్ని అందజేసింది. ఈ నిధులు వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా వినియోగించేందుకు నిర్ణయించామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ముఖ్యంగా రోగుల సంరక్షణను మెరుగుపరచడంతో పాటు, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. **వివరమైన నిధుల వినియోగం:** రూ. 60.80 లక్షలు మహవీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లో డయాగ్నొస్టిక్ ల్యాబొరేటరీ పునర్నిర్మాణం, ఆధునీకరణకు. రూ. 60 లక్షలు నిజాం మెడికల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్ లో ప్రత్యేక వైద్య పరికరాల కొనుగోలుకు.సంస్థ ప్రతినిధుల వ్యాఖ్యలు:హైదరాబాద్‌లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించేందుకు మా సంస్థ కట్టుబడి ఉంది. 2024-25లో భాగంగా ఈ విరాళాన్ని సరైన విధంగా వినియోగించేందుకు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాం అని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ముమ్మరంగా డీసిల్టింగ్ పనులు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డ్రైనేజీల్లో తిష్టవేసిన మట్టిని, వ్యర్థాలను సీవరేజి సిబ్బందితో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ డీసిల్టింగ్ చేయించారు. గురువారం వివిధ బస్తీల్లో డ్రైనేజీలను పరిశీలించి డిసిల్టింగ్ పనులను ముమ్మరంగా చేపట్టారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే వ్యర్థాలను తొలగించే పనులు చేపడితే డ్రైనేజీలు పొంగిపొర్లే అవకాశం ఉండదని అన్నారు. కనుక సేవరేజ్ ఉద్యోగులు నిరంతరం డీసిల్టింగ్ చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, రాజేంద్రప్రసాద్, నవీన్, జైస్వాల్ ,సందీప్, శేఖర్ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛభారత్ చేపట్టిన కార్పోరేటర్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : దేహము, ఇండ్లు శుభ్రముగా ఉంటే సరిపోదని మనం ఉండే పరిసరాలను సైతం నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ అన్నారు. గురువారం కార్పొరేటర్ గన్ ఫౌండ్రీ డివిజన్లో స్వచ్ఛ భారత్ ను ఆయా బస్తీ వాసులతో కలిసి చేపట్టారు. చౌదరి బాగ్, రాం కోఠి బస్తీలలో స్వచ్ఛభారత్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ సింగ్, ఫణిందర్, లక్ష్మణ్, గోపి,శోభ, కేశవి, శిరీష, భూమి, అపర్ణ కార్యకర్తలు మరియు జిహెచ్ఎంసి స్వీపర్స్, ఎస్ఎఫ్ఏ లు బస్తివాసులు పాల్గొనడం జరిగింది.

# ‘మానస’ ఉగాది పురస్కారాల ప్రదానం 2న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ - శ్రీవిశ్వావసు ఉగాది ప్రతిభా పురస్కారాలను ఏప్రిల్ 2న బుధవారం సా.5గం.లకు త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు. ఎస్ఆర్ఎస్ఎల్ఎన్ మూర్తి ,ఆధ్యాత్మికవేత్త, డా.కే.సాంబమూర్తి న్యాయవాది, బల్వీర్‌శిల్పి, శ్రీలక్ష్మి రచయిత్రి, రాజేంద్రకుమార్ చిత్రకారుడు, నవకాంత్ కరిడె ఆర్టిస్టు, డా.ఐశ్వర్య పాతపాటి మిస్ వరల్డ్ ,డా.చీదె ళ్ళ సీతాలక్ష్మి కవయిత్రి, డా.మేడిశెట్టి వెంకటేశ్వర్లు సామాజికవేత్త-ఉగాది పురస్కాలను అందుకోనున్నారు. పీవీ చందర్‌రావు కీర్తిపురస్కార గ్రహీత, ఆధ్యాత్మికవేత్త బండారుపల్లి రామచంద్రరావు, కళావీఎస్‌జనార్ధనమూర్తి గానసభ అధ్యక్షులు -అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు శ్రీమానస కార్యదర్శి కీర్తిపురస్కార గ్రహీత రఘుశ్రీ, ఉపాధ్యక్షులు డా.లలితవాణి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# ఉగాది పురస్కారాల కోసం...

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో ఏప్రిల్ 7న విపంచి వార్షికోత్సవం, ఉగాది పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు అవార్డులను ప్రదానం చేయనున్నారు. 9010324446 నెంబర్‌కు సంప్రదించి తమ దరఖాస్తులను పంపాలని సంస్థ వ్యవస్థాపకులు, ఛైర్మెన్ అనుముల శ్రీనివాస్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# భారత సైనిక దళంలో ఉద్యోగాల్లో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ.వందన.....

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత సైనిక దళంలోగల ఉద్యోగాల్లో చేరేందుకుగాను దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ఏ. వందన ఓ ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ పథకంకింద జనరల్,క్లర్క్,స్టోర్ కీపర్ టెక్నికల్,ట్రేడ్‌మెన్స్ ఉద్యోగాలకు ఖాళీలు ఉన్నట్లు,17 సంవత్సరాలనుంచి 30 సంవత్సరాలోపుగల ఆసక్తిగల పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జాయిన్‌ఇండియన్‌ఆర్మీ డాట్ నిక్ ఇన్ వెబ్‌సైట్‌ను చూసుకోవాలని,ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఏ.వందన తెలిపారు. ఈ ఉద్యోగాల్లో దరఖాస్తు చేసుకునేందుకు మార్చి,12వ తేదినుంచి,ఏప్రిల్,10వ తేది చివరి గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# ఉపాధ్యాయ విద్య అనుబంధ గుర్తింపు పునరుద్ధరణకు ఈనెల 31వ తేదిలోగా ప్రతిపాదనలు పంపాలి

## -డైరెక్టర్ ఈ.వెంకట నర్సింహారెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ.వెంకట నర్సింహారెడ్డిగారు జారీ చేసిన ఆదేశాలమేరకు ప్రైవేట్ డి.ఈఎల్.ఏడ్ కళాశాలలో రెండు సంవత్సరాల ఉపాధ్యాయ(డిప్లోమా)విద్య అనుబంధ సంస్థ గుర్తింపు పునరుద్ధరణకోసం ఈనెల 31వ తేదిలోగా కన్వీనర్,ఎస్.సి.ఈ.ఆర్.టి.సంచాలకులుగార్కి తమ ప్రతిపాదనలు పంపుకోవాలని హైదరాబాద్ జిల్లా నేరెడ్‌మెట్‌లోని ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ జారీ చేసిన ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదిలోగా ఏదైనా జాతీయ బ్యాంక్‌లో ఛిజ్బిజీటఇ్ఛటటౌ్ఞౌజ్టజ్ఛి “ఛజజజీజూజ్టీజౌ్ఞ ఛౌర్ఖుర్ఖుజ్ట్ఛిఛ్ఞీట్జ్ఛి ఈఖిఉ,ఖ్ఛీజూ్ఞజ్చు,ఏడఛ్ఛీటౌఛ్చఛీ ” పేరుమీద పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నిర్ణయించిన మొత్తం డి.డి.(డిమాండ్ డ్రాఫ్ట్)ను తీసుకోవాలన్నారు. ఎన్.సి.టి.ఈ. గుర్తింపు పత్రాలు కూడ వీటికి జతపరచాలని, ఈ గుర్తింపు 2025-26నుంచి 28-29వరకు అనుమతించబడుతుందని, కనుక ఇప్పటికే గుర్తింపుఉన్న ,ఇంతకుముందు గుర్తింపు పొందలేనిప్రైవేట్ డి.ఈఎల్.ఏడ్ కళాశాలలుకూడా తగిన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ డి.ఈఎల్.ఏడ్ కళాశాలల యాజమాన్యాలు, ప్రధానాచార్యులు అనుబంధథ గుర్తింపుకోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రధానాచార్యులు,ప్రభుత్వ డైట్,హైదరాబాద్‌వారు తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం తమ వెబ్‌సైట్‌ను పరిశీలించగలరని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల గడువు పొడిగింపు

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రత్నం కోటాజీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్మీడియేట్‌నుంచి పై చదువులు చదువుతున్న అర్హులైన ఏస్సీ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో పోస్టు మెట్రిక్ (రెన్యూవల్/ఫ్రెష్) స్కాలర్‌షిప్ గడువును మే,31వ తేదివరకు పొడిగించినట్లు,అర్హులైనవారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రత్నం కోటాజీ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ తగిన చొరవ తీసుకుని,విద్యార్థులందరూ గడువులోపు దరఖాస్తు చేసుకునేలా ప్రొత్సహించాలని ఆయన కోరారు.

సూర్య
శుక్రవారం
28 మార్చి 2025

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్‌కు వినతిపత్రం



కాప్రా, మేజర్‌న్యూస్: నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యావపురం రవి, మొగిలి కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్లు, నిర్వహణ, పునర్నిర్మాణ పనులు, అంతర్గత రోడ్లలో ఏర్పడిన పాట్ హోల్స్ పనులను చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. నాగార్జున నగర్ కాలనీకి ఎంతో చేశాము ఇంకా చేస్తామని అన్నారు. దశలవారీగా కాలనీ అభివృద్ధి తోడ్పాటును ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ నాగిల్ల బాల్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభు గౌడ్, గద్దల క్రాంతి, ఎన్ఎన్ కాలనీ ఉపాధ్యక్షులు భైరంకొండ గోపాల్ యాదవ్, సహాయ కోశాధికారి సాయి వివేక్, సంయుక్త కార్యదర్శులు శ్రీశైలం, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ చేస్తున్న వ్యక్తి మెడలో చైన్ స్నాచింగ్

మియాపూర్,మేజర్ న్యూస్ : రోడ్డు పై వాకింగ్ చేస్తున్న వ్యక్తి మేడలో నుంచి గొలుసు లాకెళ్లిన ముగ్గురు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి జూవెనల్ హోమ్ కు తరలించారు. ఈనెల 23వ తేదీన రాత్ర 7 గంటల 45 నిమిషాల సమయం లో ముగ్గురు మైనర్ బాలలు ద్విచక్ర వాహనంపై చంద్రబాబు నాయుడు గెస్ట్ హౌస్ సమీపరోడ్డులో వెళ్తున్నారు అదే రోడ్లో నార్నె ఎస్టేట్ లెగ్జిరియో రెసిడెన్సి లో నివాసముంటున్న చొప్పారవు రాజా పూర్ణచందర్రావు వాకింగ్ చేసి వెళ్తుండగా వెనుక నుండి ముగ్గురు మైనర్లు ద్విచక్ర వాహనంపై వచ్చి పూర్ణచందర్రావు మెడలో నుండి గొలుసును లాక్కుని వెళ్లిపోయారు. దీంతో పూర్ణచందర్రావు మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీఎస్ , మియాపూర్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నిందితులైన ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్ కు పాల్పడింది తామేనని అంగీకరించారు. వారి వద్ద నుండి మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని వారిని జువైనల్ హోమ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గురువారం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలోని 126 డివిజన్, రంగారెడ్డి నగర్ లోని 127 డివిజన్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృాఎషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్,127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ కుమార్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సంతాపం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ సెంచనరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతికకాయానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. పాస్టర్ ప్రవీణ్ అకాల మరణం శోచనీయమన్నారు. ఆయన మృాఎతిపై తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సోదరులు అనుమానం వ్యక్తం చేస్తున్నందునా, ఈ విషయాన్ని తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్లి ఏపీ గవర్న మెంట్ తో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, సంజీవరావు, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బేగంపేట వరుణ్ మోటార్స్ వర్క్‌షాప్‌లో ఘనంగా రంజాన్ ఇఫ్తార్ పార్టీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నివాసితులు రంజాన్ పండుగను ఐక్యత, వైవిధ్యానికి నిజమైన నిదర్శనంగా జరుపుకున్నారు. ఈ వేడుక సమాజం లోని అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి సోదరభావం, సామరస్యము, పరస్పర గౌరవం అనే విలువలను బలపరిచింది. ఈ సంబరాలు గంగా–జమునా తహజీబ్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, సాంస్కృతిక ఐక్యత, సహజీవనానికి ప్రతీకగా నిలిచాయి. వరుణ్ మోటార్స్ వర్క్‌షాప్ బేగంపేట ఈ భావాన్ని ఆలంబన చేసుకుంటూ ఐక్యతలోనే శక్తి, వైవిధ్యంలోనే అందం అని ప్రామాణికంగా నిరూపించారు. ఈ వేడుకను విజయవంతం చేయడంలో వరుణ్ మోటార్స్ వర్క్‌షాప్ బేగంపేట సభ్యులు బండి శ్రీనివాస్ రావు జిఎం, సునీల్ ఎస్‌పిజిఎం, లక్ష్మణ్ రావు ఎస్‌పిఎం, ఎన్ శ్రీనివాస్ ఎజిఎం, ఎండి అజ్మత్ డబ్ల్యూఎం, శ్యామ్ ప్రసాద్ బిఎస్ఎం, సురేష్ బాబు ఎజిఎం, ఆంజనేయులు ఎజిఎం, శతీష్ ఎజిఎం, హరి హెచ్‌ఆర్, శశాంక్, మజీద్, సునీల్,రవి కుమార్, పోచయ్య, అహ్మద్, అఫ్రోజ్, ఆనంద్, గోపి, జి. సాయి, ధీరాజ్, వి. సాయి, ఇతరుల పాత్ర కీలకం. వారి అంకితభా వంతో ఈ వేడుక మరింత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మరింత ఆనందాన్ని అందించింది. ఈ సందర్భంగా రంజాన్ పవిత్రతను గౌరవిస్తూ ప్రత్యేక భోజన విందు ఏర్పాటు చేయడం జరిగింది, రుచికరమైన విందును అందరూ ఆస్వాదించి, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ తహశీల్దార్, బాచుపల్లి తహశీల్దార్, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ లకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాలు అందించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉండడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు అవసరమైన ఆదాయము, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం జరగకుండా చూడాలని, దరఖాస్తు చేసుకున్నవారికి త్వరితగతిన అందించాలని వారు తహశీల్దార్ లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, జక్కుల మల్లేష్, పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, శ్రీనివాస్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా నేరగాళ్ళను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో ఇంటి తాళాలను పగులగొట్టి,చాకచక్యంగా పలు దొంగతనాలను పాల్పడి,తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా నేరగాళ్ళను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు వలపన్ని అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 15లక్షల మేరకు విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ...షాహీన్‌నగర్ బిస్మిల్లాఖాన్‌లోని గ్రీన్ సిటీకి చెందిన హబీబ్ మహ్మద్ (37),మొఘల్‌పురా సుల్తాన్‌షాహికి చెందిన హబీబ్ అలీ(49)లుకల్సి పలు హైదరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో 59 వరకు పలు నేరాలకు పాల్పడి,తప్పించుకుని తిరుగుతున్నారని, వీరిద్దరు గతంలో అరెస్టుఅయి,జైలు జీవితం గడిపినప్పటికి,తిరిగి తమ నేర పద్ధతిని మార్చుకోకుండ,యధావిధిగా ఇళ్ళల్లోకి ప్రవేశించి,చోరీలకు పాల్పడుతున్నట్లు అదనపన డి.సి.పి. తెలిపారు.వీరిమీద పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్.బి.డబ్ల్యు లు పెండింగ్‌లో ఉన్నాయని, వీరిద్దరుకల్సి ఎంతో చాకచక్యంగా ఇళ్ళల్లో చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నారని,తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు సైదాబాద్ పోలీసులతోకల్సి తమ పోలీసులు ఇద్దరు నిందితులమీద దాడులు నిర్వహించి,వారిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 145 గ్రాముల బంగారు అభరణాలు,15 ఐ ఫోన్లు,రెండు మొబైల్ ఫోన్లు,హో ండా షైన్ బైక్,శిలాజ



గడియారం,మూడు ఇనుప రాడ్లు,ఒక ఫేస్ మాస్క్,ఒక జత చేతి గ్లౌజ్‌లన్ని కల్పి మొత్తం రూ.15లక్షల మేరకు విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని,వారిని విచారణ నిమిత్తం సైదాబాద్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, డి.ఐ. ఎం.ఏ. ఆనంద్‌కుమార్,ఎస్.ఐ.లు పి. సాయిరాం, ఎస్.కె.కవియుద్దీన్,ఎం.మధు, పి.ఎస్.కు చెందిన ఎస్.ఐ.జె. నవీన్‌తోపాటు టాస్క్‌ఫోర్స్ టీమ్,సైదాబాద్ క్రైమ్ టీమ్‌లు పాల్గొన్నారు.

# ఉప్పు చంద్రశేఖర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉప్పు చంద్రశేఖర్ పుట్టినరోజును ఆయన స్వగృఎహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అలై బలాయి తీసుకున్నారు. అనంతరం ఉప్పు చంద్రశేఖర్ మాట్లాడుతూ... మిత్రులందరూ కలిసి తమ ఇంటికి గుంపుగా వచ్చినప్పుడు మా ఇల్లు ఒక పండగ వాతావరణం తలపించిందని స్నేహమంటే ఇదేరా అంటూ స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అని పాటలో ఉన్న కమ్మదనం నిజ జీవితంలో జరుగుతున్నప్పుడు ఆ ఆనందానికి అవధులు ఉండవనీ మంచి స్నేహితులు ఉంటే అన్నీ ఉన్నట్లే అంటూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజుస్నేహితుల మధ్య జరిగినందుకు చంద్రశేఖర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమనికి పద్మ పాండురంగం, దేవరుప్పుల ఆంజనేయులు, దేవరుప్పల కుమార్, దేవరుప్పుల బాలకృాఎష్ణ ,పయ్యావుల సత్తయ్య, దేవరుప్పుల విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, హంశరామ్, గడ్డమీది సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే తన నిధులతో మల్కాజిగిరిలో చేసిన

# అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్

- బీజేపీ కార్పొరేటర్ల పోరాటంతో గ్రేటర్ బడ్జెట్‌లో జోన్ కు రూ 25 కోట్లు కేటాయింపు
- ఓల్డ్ సిటీ కూడా మల్కాజిగిరి ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తున్నారా.?
- సొమ్ము ఒకరిది...సోకు మరొకరిదన్న చందంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం
- మల్కాజిగిరి ప్రజలు పీల్చే గాలి కూడా మేమే ఇస్తున్నం అంటారేమో..?



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈ ఏడాది పాలనలో మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే నిధులతో చేసిన అభివృాఎద్ధి పనులు ఏమిటో ప్రజలకు వెల్లడించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మల్కాజిగిరి లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ...మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో మల్కాజిగిరి లోని ఆర్ కె పురం, వాజ్ పేయ్ నగర్, గౌతంనగర్ లలో ఆర్ యుబీ, ఆర్ ఓ బీ నిర్మాణ పనులకు నిధులు మంజూరై నాయని, జీహెచ్ఎంసీ కార్యాలయంలో బీజేపీ కార్పొరేటర్లు చేసిన ఆందోళనలు దరిమిలా జోన్ కు రూ 25 కోట్లు నిధులు మంజూరైనాయని తెలిపారు. ఇవన్నీ విస్మరిం చిన బీఆర్ఎస్ కార్పొరేటర్, నాయకులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజ శేఖర్ రెడ్డి వల్లనే ఆర్ యుబీ, ఆర్ ఓబీ నిర్మాణ పనుల కు నిధులు మంజూరై నాయని ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ హడావిడిగా ప్రెస్ మీట్ పెట్టి ప్రచారం చేసుకు న్నారని వివరించారు. వాస్తవానికి ఆర్ యూబీ, ఆర్ ఓబీ నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం, రైల్వే అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే నిధులు మంజూరై, ఆ పనులు ప్రారంభమవుతాయన్నారు. గ్రేటర్ కు రాష్ట్రం ప్రభుత్వం బడ్జెట్ లో 2,468 లక్షలు కేటాయించిందన్నారు. సొమ్ము ఒకరిది...సోకు మరొకరిదన్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం ఉందని కార్పొరేటర్ దుయ్యబట్టారు. జనవరి 30 న జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం జరిగిందని , మేము బిక్షాటన చేసాము, నిధుల కోసం పోరాటం చేసాము, యావత్ తెలంగాణ బీజేపీ కార్పొరేటర్ల పోరాటం చూసారు, అధికార కాంగ్రెస్ పార్టీ చీఫ్, మంత్రులు సైతం స్పందిం చారని చెప్పారు. దీంతో ఫిబ్రవరి 1న జీహెచ్ ఎంసీ కమిషనర్ మొత్తం 150 డివిజన్స్ కు సంబంధించి, ప్రతి జోన్ కు రూ 25 కోట్లు వంతున 2, 468 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ కి కేటాయించిందని మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, తన పీఏ ద్వారా సమాచారం ముందుగా తెప్పించు కుని తమ పార్టీ నాయకులతో సొంత ప్రచారం చేసుకున్నారని శ్రవణ్ తెలిపారు. గ్రేటర్ కమిషనర్ మంజూరు చేసిన శాంక్షన్ లిస్ట్ ను తీసుకుని వచ్చి, ఇదేదో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి శాంక్షన్ చేయించిన నిధులు అంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు. గ్రేటర్ కమిషనర్ 150 డివిజన్ లకు మంజూరు చేసిన నిధుల వివరాలతో కూడిన సంబంధిత రిఫరెన్స్ డాక్యుమెంట్ ప్రతిని, ఆయన విలేకరులకు అందచేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఇటీవల ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి కార్పొరేటర్ కు పార్టీలకు అతీతంగా రూ 2 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరిన ట్లుగా ఆయన చెప్పారు. మల్కాజిగిరి ఎంపీ రాజేందర్ సహకారంతోనే మల్కాజిగిరి నియోజక వర్గానికి నిధులు మంజూరైనా యని కార్పొరేటర్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ఈ నిధులన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే తీసుకుని వచ్చారని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారన్నారు. పాతబస్తీ కూడా మల్కాజిగిరి ఎమ్మెల్యే అభివృాఎద్ధి చేస్తున్న ట్లుందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు ప్రచారం, మాటలు వింటుంటే మల్కాజిగిరి ప్రజలు పీల్చే గాలి కూడా మేమే (బీఆర్ఎస్ నాయకులు) ఇస్తున్నం అంటారే మో...? అని కార్పొరేటర్ అనుమానం వ్యక్తం చేశారు. అసలు, మల్కాజిగిరికి ఎమ్మెల్యే తన నిధులు ఎంత తీసుకుని వచ్చారో,తన నిధులతో మల్కాజిగిరిలో ఎక్కడెక్కడ అభివృాఎద్ధి పనులు చేపట్టారో మల్కా జిగిరి నియజక వర్గం ప్రజలకు తెలిసే విధంగా తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు. వినతి పత్రాలు ఇవ్వడమే తప్ప, ఆ పార్టీ నాయకు లు గ్లోబల్ ప్రచారం చేసుకుంటున్న దానికి విరుద్ధంగా వాస్తవాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. గత కొద్ది నెలల క్రితమే మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే, అన్ని పార్టీల కార్పొరేటర్లను రైల్వే అధికారులతో కూర్చోబెట్టి సమస్యలపై మాట్లాడారని, అంతే కాకుండా జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి మల్కాజిగిరి ఎమ్మెల్యే వస్తాడు, పని చేసి పెట్టండి అని ఎంపీ ఈటల రాజేందర్ అధికారులకు సూచించారనికార్పొరేటర్ గుర్తు చేశారు. అంతే కాదు రెండో ఫేస్ శాంక్షన్స్ కూడా రెడీ అయినాయి. ఇవి కూడా మేమే చేయించామని బీఆర్ఎ స్ నాయకులు అంటారా..? అని కార్పొరేటర్ ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే నిధులు ఏవి అంటూ ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి తన నిధులతో చేసిన అభివృాఎద్ధి పనులు ఏమిటో చెప్పాలని శ్రవణ్ డిమాండ్ చేశారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి

– కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ లోని మదీనా మజీద్ వద్ద గురువారం ప్రభుత్వ సహకారంతో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలువుకుంటూ కార్పొరేటర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మతసామరస్యంతో తమ మతాన్ని గౌరవిస్తూ ఇతర మతాల పట్ల ప్రేమతో మెలగాలని కోరడం జరిగింది. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షులు హకీమ్ , మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, రహీం ,షాకీర్, ఇబ్రహీం, మహమూద్ ,హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మమత, మల్లేష్ గౌడ్, కార్తీక్, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం




కొంపల్లి మేజర్ న్యూస్ : సాయిబాబా నగర్ కు చెందిన రమేష్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. అతనికి క్యాన్సర్ తో అనారోగ్యం బారినపడి ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అతని కుమార్తె ప్రత్యూష డీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. కాగా అ విద్యార్థిని చదువుకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా దాతల సహకారంతో హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. గురువారం విద్యుత్ శాఖ అధికారులు డిఈ రాజనర్సు, ఏఈ జి. స్వప్నల సహకారంతో రూ 25,000 ఆర్థిక సహాయాన్ని వారి చేతులు మీదుగా చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి బాధాకరం

### గాయత్రీ నగర్ చర్చి పాస్టర్ బి.దేవసహాయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ సెంచనరీ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృాఎతి బాధాకరమని మౌలాలి గాయత్రీనగర్ చర్చి పాస్టర్ బి.దేవసహాయం నివాళుల ర్పించారు. ప్రవీణ్ మృాఎతి క్రైస్తవులుకు తీరనో లోటు అన్నారు.అందరిని ప్రేమతో పలకరించే వారని అతని అకాల మరణం జీర్ణించుకోలేక పోతున్నామని తెలిపారు. దేవునిసేవలో ఉంటూ అన్ని భతాల వారు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించే మంచి సేవకుడు పాస్టర్ ప్రవీణ్ అని, దేవుని సన్నిధికి చేరిన ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# మౌలాలిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

## డీఆర్ఎం పవిత్రకు..బీఆర్ఎస్ నేతల వినతి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి సమీప కాలనీలలో ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరించాలని తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు మోనార్ భాగ్యానంద్ రావు కోరారు. గురువారం ఆయన, డివిజన్ జాయింట్ సెక్రటరీ గౌలీకర్ దినేష్ తో కలిసి సికింద్రాబాద్ ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనే జర్ పవిత్రను కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి ఎండార్స్ చేసిన లేఖను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, గౌలీకర్ దినే ష్ మాట్లాడుతూ..మౌలాలి కమాన్ రోడ్డు మార్గం గుండా గతంలో ఆర్టీసీ బస్సులు నెంబర్ 15,17,242 నడిపే వారని, ఈ పనులు పూర్తయి ఏడాదిన్నర కావస్తున్నా ఆ బస్సు సర్వీసులు నేటికీ పునరుద్ధరించక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. కేవలం 3, 3 కె నెంబర్ బస్సులు మాత్రమే నడుపుతు న్నారని వారు తెలిపారు. దీంతో మౌలాలి నుంచి సికింద్రాబాద్, ప్రయాణించాలనుకునే ప్రయాణికులు చాలా మంది తీవ్ర ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. అదే విధంగా గతంలో 3, 3 పి నెంబర్ ఆర్టీసీ బస్సులు మహాత్మాగాంధీ నగర్ ఎస్.పి. నగర్ ద్వారా నడిపే వారని, ఈ రహదారి పునరుద్ధ రణ పనులు పూర్తయినా, ఆ బస్సులను నడ పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ ప్రాంతాల ప్రజలు సుమారు 2 కిలోమీటర్ ల దూరం వెళ్ళి ఆర్టీసీ బస్సులు ఎక్కాల్సి వస్తుందని వాపోయారు. అలాగే భరత్ నగర్, ఆర్.టి.సి. కాలనీ మెయిన్ రోడ్ మార్గాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి న కారణంగా నిలిచి పోయిన 16 ఆర్, 3 నెంబర్ బస్సులను పునరుద్ధరించాలని భాగ్యానంద్ రావు, గౌలీకర్ దినేష్ లు కోరారు.

# ఆనంద్ బాగ్ వెంకన్న స్వామి హుండీ ఆదాయం రూ 2,42,230



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపం లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయం స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను గురువారం ఎండో మెంట్ పర్యవేక్షణ అధికారి వెంకన్న సమక్షంలో లెక్కించారు. 43 రోజులకు గాను రూ 2,42,230( రెండు లక్షల నలభై రెండు వేల రెండు వందల ముప్పై) ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి, ప్రధాన అర్చ కులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చ కులు తులసి వెంకట రమణాచార్యులు, కొండపాక వేణుగోపా లాచార్యులు, క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ, మాజీ ధర్మ కర్త లు, గణేష్(కన్న), రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యు లు సానాది శంకర్, హేమంత్ కుమార్, వి.రవీంద్ర రెడ్డి, పద్మా వతి గౌడ్ అనితయాదవ్, మల్కాజిగిరి కానిస్టేబుల్ శ్రీనివాస్, సత్యనారాయణ భక్తులు సురేష్ కుమార్ సింగ్, సూర్యకుమారి, రాధ, మల్లాది రామకృష్ణ, టి.మధుసూదన్ రావు, కెవి ఎస్ ప్రసా ద్,గిరిధర్ రావు, వరలక్ష్మి గుప్తా, సుధాదేశాయి తదితరులు పాల్గొన్నారు.

# హస్తినాపురం నాగార్జున మోడల్ స్కూల్లో ఘనంగా కాన్వకేషన్" డే "







కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సాగర్ రోడ్డు హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో గురు వారం మాంటిస్సోరి విద్యార్థులకు కాన్వకేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్ రెడ్డి విద్యార్థులకు క్యాప్ లు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. చిన్నారులు నల్లగౌనులతో విశేషంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ రజనీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల పట్ల మక్కువ పెరగడానికి తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఇండోర్ మరియు ఔట్ డోర్ ప్లే గ్రౌండ్ల తో పాటు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి చిన్నారుల మానసిక వికాసంతో పాటు శారీరక వికాసానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చిన్నారుల గ్రహణ శక్తిని పెంపొందించడానికి ఆడియో విజువల్ తరగతి గదులు ఏర్పాటు చేసినట్లు రజినీ విఠల్ రెడ్డి తెలిపారు. పాఠ్యంశాలు బట్టి పట్టే విధానం కాకుండా థీమ్ బేస్డ్ విధానం లో బోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించడానికి అన్ని పండుగలను జరుపుతున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె. విజయ్ కుమార్ రావు, ఇన్ చార్జీలు సవిత, పుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉషశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ శాసనసభ సందర్శనకు తరలిన విద్యార్థులు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ శాసనసభ సందర్శన కు మౌలాలి జెడ్.పి.హెచ్.ఎస్. స్కూల్, మౌలాలి, రైల్వే క్వార్టర్స్, మల్కాజిగిరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తరలి వెళ్లారు. వీరి సౌకర్యార్థం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉచిత బస్సు లను ఏర్పాటు చేయగా, పాఠశాల ఉపాధ్యా యులు, బీఆర్ఎస్ నాయకులు దగ్గరుండి విద్యార్థులను శాసన సభకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ బీఆర్ఎ స్ సీనియర్ నేత గద్వాల వంశీ ముదిరాజ్ విద్యార్థులకు వాటర్ బాటిల్స్, స్నాక్స్ ఏర్పాటు చేసి దగ్గరుండి బస్సులను అసెంబ్లీ కి పంపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు భాగ్యానంద్ రావు, ఉస్మాన్, వంశీముదిరాజ్, అదినారాయణ,జోగు శ్రీనివా స్,బుద్ధి నర్సింగ్ రావు, సంతోష్ గుప్తా, గౌలీకర్ దినేష్, నవాబ్, సిలుముల కిరణ్,మారుతిప్రసాద్, జంగయ్య, కాశీయాదవ్, దుర్గేశ్, స్వామి, గణేష్, శన్ను తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీసప్తగిరీశ సంకీర్తన సౌరభం'

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : అన్నమయ్య నృసింహనాదం, అన్నమయ్య శృంగార నవగీతిక, అన్నమయ్య సంకీర్తనారత్నాకరం -మూడుపుస్తకాలను ఆవిష్కరించారు. ఇవి వెంకట్ గరికపాటి రచించిన పుస్తకాల పునర్ముద్రణలు.దువ్వూరి వెంకటరమణశాస్త్రి స్మృతాంజలిగా శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ ఏర్పాటుకావడం గొప్పగా ఉందని ఓలేటి పేర్కొన్నారు. అన్నమాచార్యకీర్తనలపై గరికపాటి చేస్తున్న వ్యాఖ్యానాలు ప్రశంసనీయమన్నారు. 125సంవత్సరాల క్రితం అన్నమయ్య మనకు తెలియదని, అన్నమాచార్య పై పరిశోధన చేసిన తొలిపరిశోధకుల కృషి గొప్పదన్నారు. శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ 'శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యులవారి522 వర్ధంతి మహోత్సవాలు' రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.'శ్రీసప్తగిరీశ సంకీర్తన సౌరభం' అన్నమయ్య సంకీర్తనల వ్యాఖ్యాన సహిత గాత్రగోష్టి నిర్వహించారు. వెంకట్ గరికపాటి వ్యాఖ్యానంతో ఈ వేడుక జరిగింది.సుధామ సభాధ్యక్షులు,డా.వోలేటి పార్వతీశం(ముఖ్యఅతిథి),మామిడి హరిక్రిష్ణ(భాషా సాంస్కృతికశాఖ),కలగా కృష్ణమోహన్(స్వరకర్త),కే.రామాచారి(సంగత గురువు),కూచి( చిత్రకారుడు)అతిథులుగా పాల్గొన్నారు.గరిమళ్ళ బాలకృష్ణప్రసాద్ అన్నమయ్య నాద సుధా సామ్రాట్‌కు నివాళులు అర్పించారు. ఈ వేడుకను శ్రీరామా సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ గొర్తి నిర్వహించారు.

# నీటి కొరత ఏర్పడకుండా తగిన చర్యలు

## మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ మురికివాడలు, కాలనీలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కా రానికి సత్వర చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యా దవ్ తెలిపారు. గౌతంనగర్ డివిజన్ పరిధి లోని ఇందిరా నెహ్రూనగర్ మూడు కమాన్ ల వద్ద పాడైపోయిన పవర్ బోరును ఆయన మరమతు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మేరకు గౌతంనగర్ డివిజన్ పరిధి లోని పలు కాలనీలలో నీటి కొరతపై తాము ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఈ వేసవి కాలంలో డివిజన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. ఇందులో భాగంగానే పాడైన బోర్లను తమ సొంత డబ్బులతో మరమ్మత్తు చేయి స్తున్నానని మేకల రాముయాదవ్ తెలిపారు

# 2న కళాసారథి 'జీవీఆర్' 84వ పుట్టినరోజు వేడుకలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ :కళాసారథి జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి 84వ పుట్టినరోజు వేడుకలను పలు సాంస్కృతిక సంస్థలు నిర్వహించేందుకు ముందుకువచ్చాయి. వంశీ ఆర్ట్ థియేటర్స్,జంటనగరాల సాంస్కృతిక సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న జీవీఆర్ ఆరాధన కల్చలర్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలను త్యాగరాయగానసభలో సా.5గం.లకు నిర్వహిస్తున్నారు.ఏపీ అధికారభాషా సంఘం పూర్వ అధ్యక్షులు పి.విజయబాబు, డా.వోలేటి పార్వతీశం, డా.పాలకుర్తి మధుసూదనరావు, రేలంగి నరసింహారావు, పొత్తూరి సుబ్బారావు, డా.రఫీ, డా.బీవీ పట్టాభిరామ్, డా.కేతవరపు రాజ్యశ్రీలు అతిథులుగా హాజరుకానున్నారు. సుమారు 30సంస్థలు ఈ వేడుకలో పాల్గొననున్నాయి.గాయని ఆమని బృందంచే సినీసంగీత విభావరి, లక్ష్మీశ్రీనివాస్ రామరాజు వీణావాద్య కచేరి నిర్వహిస్తారు. శ్రీనివాస్ రామరాజు ఛైర్మెన్ కమిటీ, శిరోమణి డా.వంశీరామరాజు సమావేశకర్తలు ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# చంపాపేట్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

● ఇప్పటికే ఎంతో చేసాం - ఇకముందు చేస్తాం ● శుభోదయ కాలనీలో శాశ్వత డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక ● కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :1కోటి 50లక్షల తో కర్మన్ ఘాట్ రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి వైయస్సార్ విగ్రహం వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనులు (వరదనీటి కాలువ పనులు) త్వరలో ప్రారంభం చేస్తామని చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం శుభోదయ కాలనీ లో మున్సిపల్ మరియు వాటర్ వర్క్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధాన సమస్య శుభోదయ కాలనీ సిసి రోడ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మరియు అవసరమైన చోట డ్రైనేజ్ లైన్ మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ శాశ్వత పరిష్కారం కోసం నిర్మిస్తున్న డ్రైనేజీలోకి ప్రతి రోడ్ లో ఉన్న డ్రైనేజీ పైపులైన్లను ఒకే తాటిపైకి కల్పిస్తే సమస్య ఉండదని అన్నారు .శుభోదయం కాలనీ పరిధిలోని 14 రోడ్లలో వరద నీటి కాలువలు అన్నిటిని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సివరైజ్ పైప్ లైన్లకు కలపాలని సూచించారు. శు భోదయ కాలనీ, నందు డ్రైనేజ్ లైన్ నివారణ కొరకు వరద నీటి పైప్ లైన్ వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజ్ లైన్ ఓవర్ ఫ్లో జరుగుతుందనీ 2 ఫీట్ వరద నీటి పైప్ లైన్ నిర్మాణం పనులు దాదాపు రూ.1కోటి 50లక్షల రూపాయల వ్యయంతో చేపడితే ఇట్టి డ్రైనేజ్ లైన్ ఓవర్ ఫ్లో నుండి పూర్తి విముక్తి లభిస్తుంది అని తెలిపారు . దానికి కాలనీవాసులు అధికారులకు తమ సహయ, సహకారాలు అందించి అభివృద్ధిలో మీ యొక్క తోడ్పాటు అందివ్వాలని కోరారు. గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం అని తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ శేఖర్, బిజెపి చంపాపేట్ డివిజన అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, చీర గణేష్, పాముల మల్లేష్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, కోయిలకొండ సునీల్ శ్రీశైలం, నరేందర్, శివ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియా జర్నలిస్టులను ప్రోత్సహించడం అభినందనీయం : అంబికా కృష్ణ

బంజారాహిల్స్ ,మేజర్ న్యూస్ : డిజిటల్ మీడియా జర్నలిస్టులను ప్రోత్సహించడాన్ని ప్రముఖ సినీ నిర్మాత అంబికా కృష్ణ అభినందించారు. గురువారం ఫిలింఛాంబర్‌లోని రామానాయుడు కళామండపంలో జరిగిన వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫిలిం అండ్ టీవీ డైరెక్టరీ ఆవిష్కరణ, డిజిటల్ మీడియా జర్నలిస్టుల అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబికా కృష్ణ మాట్లాడుతూ, నేటి యుగంలో డిజిటల్ మీడియా పటిష్ఠంగా ఎదుగుతోందని, మెయిన్ స్ట్రీమ్ మీడియాను కూడా దాటిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత విష్ణు బొప్పన మాట్లాడుతూ, ప్రతియేటా టీవీ ఆర్టిస్టులు, డిజిటల్ మీడియా జర్నలిస్టులను సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా 2025 టీవీ డైరెక్టరీను ఆవిష్కరించడంతో పాటు డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అవార్డులు అందించారు. నాగరాజు, రవి శంకర్, సుమన్, జాఫర్, వీఎస్ఎన్. మూర్తి, రోహిత్, అంజలి, నిరుపమ, నిఖిల్, విజయేంద్ర సింహ, గీతాంజలి తదితరులు




అవార్డులు పొందారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు కే.ఎస్. రామారావు, ఎస్ఆర్ఆర్ శ్రీ విజయగణపతి ఎవెన్యూస్, ముకుంద జ్యువెలరీ, వాక్రుతి ఇన్‌ఫ్రా, కనక వస్త్ర సిల్క్స్, హైజి హెల్త్ ఫుడ్స్ బ్రాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బంగారు గొలుసును సత్కరించిన నలుగురు నిందితులను అరెస్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు

## రెండున్నర తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్న అఫ్జల్‌గంజ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బస్సులోనుంచి దిగిన ప్రయాణికుడినుంచి చాకచక్యంగా బంగారు గొలుసును లాక్కొని పరారీ అయిన నలుగురు నిందితులను అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్ద రెండున్నర తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు,మరో ముగ్గురు నిందితులు తప్పించుకున్నారని,వారికోసం గాలిస్తున్నట్లు అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సునావత్ రవి తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయ.....ఉప్పల్ మల్లాపూర్‌లోని సూర్యనగర్‌కు చెందిన బి. ప్రదీప్‌కుమార్ అనే వ్యక్తి మల్లాపూర్‌నుంచి ఆర్టీసి బస్సు ఎక్కి,ఎ.జి.బి.ఎస్.బస్ స్టేషన్‌లో దిగుతుండగా,ఆకస్మాత్తుగా ఒక దొంగల ముఠాగా ఏర్పడిన ఏడుగురుకల్సి బంగారు లాకెట్‌ను తస్కరించి పరారయ్యారని,జరిగిన విషయాన్ని బాధితుడు తమ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,నిందితులకోసం గాలిస్తుండగా, అఫ్జల్‌సాగర్‌కు చెందిన కాంబ్లే శ్రీను (32),మహ్మద్ మహబూబ్ (36),వేముల శ్రీను (45),కాంబ్లే వికాస్ (22)లను అరెస్టుచేసినట్లు,ఈ దొంగతనం కేసులో విజయ్,కరన్,సద్దాంలు పరారీలో ఉన్నట్లు,వారికోసం తమ పోలీసులు ప్రత్యేకంగా గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సునావత్ రవి తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహారించి,బంగారు గొలుసులను తస్కరించే ముఠాను పట్టుకున్నందుకు ప్రత్యేకంగా ఈస్ట్ జోన్ డి.సి.పి. డా.బి. బాలస్వామి, సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. కె. శంకర్,లు ప్రత్యేకంగా అఫ్జల్‌గంజ్ క్రైమ టీమ్‌ను అభినందించారు.

# శ్రీరామ నవమి శోభయాత్ర ఏర్పాట్ల గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏప్రిల్,6వ తేదిన శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభయాత్రను ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు వివిధ శాఖల అధికారులందరు సమన్వంతో వ్యవహారి ంచి,తమకు సహకరించాలని సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ కోరారు. బుధవారం గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. కార్యాలయంలో ప్రత్యేకంగా డివిజన ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ట్రాఫిక్ ఏ.సి.పి. ,విద్యుత్,జలమండలి,ఆర్టీఏ,డి.ఎం.అండ్ హెచ్.ఓశాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శోభయాత్ర నిర్వాహకులు డా. భగవంత్‌రావు,గోవింద్ రాఠి,ఆనంద్‌సింగ్,ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకిచ్చే ప్రభుత్వ రుణాలపై, ఎమ్మెల్యే పెత్తనమెందుకు. లక్ష్యం పక్కదారి పడుతుంది

## డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ జాతీయ అధ్యక్షులు.




హైదరాబాద్ / మేజర్ న్యూస్:తెలంగాణా ప్రభుత్వం ప్రవేశ పెట్టన ఎస్సి కార్పొరేషన్ రుణాల విషయంలో ఎమ్మెల్యే ల జోక్యం దేనికో, అర్థం కావడం లేదని,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. డా. పబ్బతి శ్రీకృష్ణ సందేహం వ్యక్తం చేశారు. గురువారం గన్ పౌండ్రి, లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు జోక్యం లేకుండా, అధికారులు ప్రతీ కుటుంబ ఆర్థిక స్థితి గతులు గుర్తించి రుణాలు మంజురు చేయాలనీ పబ్బతి శ్రీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది కొనసాగుతే, గతంలో రుణాలు పొందిన లబ్ధిదారులు, తిరిగి తమ రాకీయ పలుకుబడి ఉపయోగించుకుని, మళ్ళీ కార్పొరేషన్ లోన్ ను పొందే అవకాశం ఉందని, అందుకే ఈ విషయలో అవసరమైతే ఆయా జిల్లా కలెక్టర్ లను ప్రత్యేక చైర్మన్ లుగా నియమిస్తూ, అదనపు బాధ్యతలు అప్పగించి నిజమైన పేద వాళ్ళకు ఫలితం దక్కేలా చూడాలని మాలమహానాడు డిమాండ్ చేస్తుందని పబ్బతి అన్నారు.

# 5న 'అక్షజ్ఞ' విశ్వావసు ఉగాది పురస్కారాలు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఝాన్సీ నటి, కుప్పిలి పద్మ రచయిత్రి, ఉపద్రష్ట సునీత గాయని, స్వప్న జర్నలిస్టు, హిమాన్సి నర్తకి, అయినంపూడి శ్రీలక్ష్మి రచయిత్రిలకు ఉగాది పురస్కారాలను అక్షజ్ఞ పబ్లికేషన్స్ విశ్వావసు ఉగాది పురస్కారాలను అందించనున్నారు. ఈవేడుక ఏప్రిల్5న తెలుగు యూనివర్సిటీలో సా.5గం.లకు నిర్వహిస్తారు. మామిడి హరిక్రిష్ణ, తణికెళ్ళభరణి, చంద్రబోస్, వైఎల్ శ్రీనివాస్, కొడాలి కృష్ణరావు, అలేఖ్య, విజయదుర్గ, లక్ష్మీనారాయణ అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు 'అక్షజ్ఞ' ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# పబ్లిక్ నల్లా ఏర్పాటు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని దోబి ఘాట్ బస్తీలో గత పదిహేను ఏళ్ళ క్రితం తీసివేసిన మంచినీటి పబ్లిక్ నల్లా కనెక్షన్ ను, బస్తి వాసులు విజ్ఞప్తి మేరకు,వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి తిరిగి లినల్లా కనెక్షన్ ను పునరుద్ధరించి నూతన మంచినీటి సరఫరా కొరకు పబ్లిక్ నల్లాలి ను ఏర్పాటు చేయించారు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ . ఈ సందర్భంగా ధోభి ఘాట్ బస్తి వాసులు కార్పొరేటర్ ని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బస్తి వాసులకు కార్పొరేటర్ గారు పబ్లిక్ నల్లా ఏర్పాటు చేయించడం అభినందనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్,సాయి కుమార్,ఆనంద్ రావు, బస్తి వాసులు మల్లికార్జున్,రమేష్,నాగరాజు,పూజిత,శోభ,సురేష్,వరమ్మా,సంజీవ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల తిప్పలు!!

## బెంబేలెత్తుతున్న కాలనీవాసులు



ఉప్పల్,మేజర్ న్యూస్ : మల్లాపూర్ డివిజన్లోని ఎటు చూసినా తెప్పలు తెప్పలుగా కాలనీలో వీధి కుక్కల స్వేరవివాహరం స్థానిక కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మల్లాపూర్ డివిజన్లోని బాబా నగర్ గోకుల్ నగర్ చాణిక్యపురి కాలనీలో వీధి కుక్కల స్వేరవివాహరం తో కాలనీవాసులు కుక్క కాటుకు బలి కావాల్సి వస్తుంది. కుక్కల స్వేర వివాహారం పై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ లోనే నెంబర్ వన్ గా అభివృఎద్ధి చెందుతున్న డివిజన్ మల్లాపూర్ గా గొప్పలు చెప్పుకునే నాయకులు అధికారులు ప్రజా సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇకపోతే బాబా నగర్ లోని ఓ రాజకీయ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంట్లో పెంచుకుంటున్న కుక్కల అక్కడ నివాసముండే కాలనీవాసులు ఆ కుక్కలతో కాటుకు గురికాకుండా లేనివారు లేరు. ఇట్టి విషయాన్ని జిహెచ్ఎంసి అధికారులకు కాలనీవాసులు తెలియజేసినప్పటికీ ఆ నాయకుని పెంపుడు కుక్కలు కాబట్టి చూసి చూడనట్లు వదిలేస్తారు అని ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి. ఆ నాయకుని పెంపుడు కుక్క కాటు వేస్తే 500 రూపాయలు ఇచ్చి ఇంజక్షన్ చేసుకోమని సలహా ఇస్తాడు అట ఆ నాయకుడు ఇదేమని ప్రశ్నిస్తే నన్ను కూడా చాలాసార్లు కరిచాయి నేను కూడా ఇంజక్షన్లు వేయించుకున్నాను నా పెంపుడు కుక్కలకు కూడా ఇంజక్షన్ వేయిస్తున్నాను అంతకుమించి నేనేం ఏమీ చేయలేను అంటూ సమాధానం ఇవ్వడం ఆయనకు షరా మామూలే అట. ఇట్టి కుక్కలపై గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు రాగానే ఇవి నా పెంపుడు కుక్కలంటూ వాటికి జోలికి రావద్దని కూడా జారీ చేసినారు అని ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి . తాజాగా బుధవారం రోజున అదే కాలనీ లో నివాసం ఉండే ఓ వ్యక్తి తన మోటార్ సైకిల్ రిపేర్ కు వెళుతున్న సమయంలో ఆ నాయకుని కుక్క వచ్చి కాటు వేయడంతో కాలుకు తీవ్ర గాయం అయినప్పటికీ పట్టించుకోకుండా 500 రూపాయలు చేతిలో పెట్టి ఆసుపత్రికి వెళ్ళమంటూ సలహాను ఇచ్చాడట. ఇలా పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కలతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతూ కుక్క కుక్క కాటుకు బలవుతున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు చర్యలు చేపడుతున్నామంటూ హడావిడి తప్ప సరియైన చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు విఫలమైతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా... రెడ్డి కాలనీ నూతన కమిటీ

# ప్రమాణ స్వీకారోత్సవం



కాప్రా : మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులు బుధవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ప్రతిజ్ఞ చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డి. బూమ్ రెడ్డి, చెప్యాలా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ... రెడ్డి కాలనీ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులతో కలిసి కృాఎషి చేస్తామన్నారు. కాలనీలో ప్రధానంగా మురుగు కాలువ అవుట్లెట్ సమస్యపై దృాఎష్టి సారిస్తామన్నారు. కాలనీ నివాసుల అందరి సహకారంతో... కాలనీ అభివృాఎద్ధికి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు డి బూమ్ రెడ్డి, చెప్యాలా వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి సుదర్శన్, కోశాధికారిగా వి జీవన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎ. వెల్మారెడ్డి, ఎన్నికల అధికారులు కె. కృాఎష్ణారెడ్డి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, బలరాం రెడ్డి, ప్రతినిధులు చెప్యాలా సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నర్సిరెడ్డి, వై. కృష్ణారెడ్డి, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిజయోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులు పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు, పారిశుధ్య కార్మికుల సమస్యలు, వీధి దీపాలు వంటి అంశాల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే పెద్ద నియోజకవర్గమని ,అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతమని ,ముంబాయి జాతీయ రహదరికి ఇరువైపులా ఉన్న భాగం ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అయినవి అని, సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసారని,. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరువున ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముంబాయి జాతీయ రహదారికి మరో వైపు గల రోడ్ల కు నిధులు మంజూరు చేసి అభివృాఎద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఉషాముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు, జేఎన్టీయూ నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం ,నిజపేట్ రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ అపార్టుమెంట్ వరకు నిర్మిచే లింక్ రోడ్డు అభివృాఎద్ధి చేయాలని, చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయి అని, అత్యధిక జనవాసం కలిగి అత్యధిక ట్రాఫిక్ కూడిన ప్రాంతాలు కావున ఈ పెండింగ్ రోడ్ల పైన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరిచేసి ఈ ప్రాంత అభివృాఎద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా చేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు వారి సమస్యలను పరిష్కరించాలని, 30 - 40 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది అని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారు అని, అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్పల్లి సర్కిల్ లలో ఎక్కడ 50 శాతం మించి పనిచేస్తాలేరు అని, గతంలో రిటైర్మెంట్ అయినవారు చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి జోనల్ స్థాయిలో అపాయింట్మెంట్ ఇచ్చేవారు. కానీ ఆ పరిస్తితులు ఇప్పుడు లేవు అని 2-3 సంవత్సరాల నుండి ఆగిపోవడం జరిగినది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అపాయింట్మెంట్ చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని, పరిశుభ్రత తో కూడిన మంచి ప్రాంతాలుగా తిర్చిదిద్దే కార్యక్రమంలో బాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. గత రెండు సంవత్సరాలు గా ౹ా వ్యవస్థ ను మనం ప్రారంభించుకున్నాం అని బాగా పనిచేస్తుంది అని, కానీ రిపైర్ చేసే నాధుడే లేడు అని ,గతంలో సీఎం 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించి కొత్త విధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగినది అని దీని ద్వారా కొంత వ్యవస్థ మెరుగైనది అని , వేల కోట్ల రూపాయలతో ఎల్ ఈ డి వ్యవస్థను ఏర్పాటు చేస్తే విధి దీపాలు పాడావుతే బాగు చేసే విధానం లేకుండ పోయింది అని, బాగు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి విధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని, ఎలాక్ట్రిసిటీ బోర్డ్ నుండి జిహెచ్ఎంసి కి అధికారులు బదిలీ పై వస్తున్నారు. ఎస్ఈ డిఈ లెవల్ లో వస్తున్నారు. కానీ ఏఈ లెవల్ లో ఒక్క అధికారి లేకుండా పోయారు అని ఈ వ్యవస్థను పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చిందని , అన్ని ప్రాంతాలు చీకటి మయంగా మారిందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి చేశారు. . ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడిన వివిధ అంశాలను నోట్ చేసుకున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

## చాంద్ పాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





కొండాపూర్,మేజర్ న్యూస్ : రంజాన్ మాసంను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ సీనియర్ నాయకుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృాఎత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# స్వీట్ వన్ షాపును ప్రారంభించిన సినీనటి అనన్య

- 199 రూ/లకు కిలో నాణ్యమైన స్వీట్ మా ప్రత్యేకత
- అన్ని రకాల శుభకార్యాలకు ఆర్డర్లపై స్వీట్లు సప్లై చేయబడును
- మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ నారాయణ వెల్లడి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : నిజాంపేట ఐటెన్షన్ లైన్ హైదర్ నగర్ కాలనీలో గురువారం ఉదయం 11 గంటలకు సినీ నటి అనన్యచే జ్యోతి ప్రజ్వలన చేసి స్వీట్ వన్ షాప్ ను ప్రారంభించారు. అనంతరం నటి అనన్య మాట్లాడుతూ... నగరంలో కార్పొరేట్ స్వీట్ షాపులు ఉన్నప్పటికి స్వీట్ వన్ షాప్ కు సాంప్రదాయ రుచులతో స్వచ్ఛమైన, నాణ్యత ప్రమాణాలతో కూడిన స్వీట్ ను అతి తక్కువలో ధరలలో అందించడమే స్వీట్ వన్ యాజమాన్యం ప్రత్యేకత అని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరకపుడి గాంధీ ,నిజాంపేట్ 123వ వార్డు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ వారితోపాటు ప్రముఖులు ఇతర రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నిజాంపేట ప్రజలు చాలా ఎక్కువ సంఖ్యలో పాల్గొని సీట్లు కొనుగోలు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణం తలపించింది. అనంతరం షాపు మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ... తాను గత 30 సంవత్సరాలుగా క్యాటరింగ్ రంగంలో అపారమైన అనుభవాన్ని ఘటించారు. క్యాటరింగ్ స్థాపించి ఎంతోమందికి పని కల్పిస్తు ఎన్నో పెళ్లిళ్లు శుభకార్యాలకు తన క్యాటరింగ్ ద్వారా రుచికరమైన వంటలను అందించి మన్ననలు పొందామని అదే స్ఫూర్తితో నగరంలో కార్పొరేట్ స్వీట్ షాపులకు దీటుగా తన స్వీట్ వన్ షాపు తక్కువ ధరలకే పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన స్వచ్ఛమైన రుచికరమైన సీట్లు ప్రజలకు అందుబాటులో ఉంచామని అన్నారు. హైదరాబాదు నగరంలో ఇప్పటివరకు మూడు షాపులను ప్రారంభించామని అవి వనస్థలిపురం ,చింతల్ ,నిజాంపేటలో లోని హైదర్ నగర్ లో ప్రారంభించామని ఈ మా స్వీట్ షాపులను నగర ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. నగరంలో జరిగే అన్నిశుభకార్యాలకు స్వీట్లు తక్కువ ధరలకు స్వచ్ఛమైన మిఠాయిలు అందిస్తామన్నారు.





# ముఖ్యమంత్రిని కలిసిన అర్చక జేఏసీ నేతలు

## • నూతన ఉగాది టు ఉగాది డైరీ ఆవిష్కరణ • అర్చకుల, ఉద్యోగుల సమస్యలు వివరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు గురువారం కలిశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చక ఉద్యోగ జే.ఏ.సీ. చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ మరియు రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాండూరు కృాఎష్ణమాచారి, కన్వీనర్ పరాశరం రవీంద్ర చార్యులు, అధ్యక్షులు బద్రీనాథ్ చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రా చంద్రశేఖర్ శర్మ, గ్రేటర్ అధ్యక్షుడు బండారి జగపతి తదితరులు ముఖ్యమంత్రితో పలు సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక ఉద్యోగుల జే.ఏ.సీ. నూతన ఉగాది టు ఉగాది డైరీ విశ్వవసు నామ సంవత్సర డైరీ ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ డైరీలో తిథి వార నక్షత్ర యోగాలు, గ్రాఎహ స్థితిలోలు అనుసరించి రూపొందించమని వారు అన్నారు. అదేవిధంగా చిత్రకారుడైన కాదూరి కృాఎష్ణమాచారి తను స్వయంగా చిత్రీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి, దేవాలయాల ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకి పరీక్షలు ఉత్తీర్ణత లేకున్నా వారు 45 సంవత్సరాలు నుండి( ఈవో) కార్య నిర్వహణ అధికారి పదోన్నతులు, కారుణ్య నియామకాల వారిని గ్రాండ్ ఇన్ ఎయిడ్ లో చేర్చే విధంగా, 577 జీవోలో రెగ్యులరైజ్ చేయబడక మిగిలిన అర్హత ఉన్నటువంటి వారిని కూడా చేర్చాలని కోరారు. అంతేకాకుండా 2017 జీవో విడుదలైన నాటికి ఉన్నటువంటి అర్చక ఉద్యోగులు అందర్నీ చేర్చి రెగ్యులర్ చేయాలని కోరారు. పెన్షన్ మరియు గ్రాద్యుటి హెల్త్ ఇన్సూరెన్స వెంటనే వెల్ఫేర్ బోర్డు మీటింగ్ నిర్వహించాలని చెప్పారు. దీని వల్ల అర్చకుల సంక్షేమం జరుగుతుందని జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లారు . అతి త్వరలో విస్తృాఎతస్థాయి సమావేశము ముఖ్యమంత్రి సమక్షంలో మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై నేషనల్ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన గిరిజన సంఘాల నాయకులు




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్పై అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. అయితే, ఇప్పటికీ ఆయనను అరెస్ట్ చేయకపోవడంతో గిరిజన సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నాడు ఢిల్లీలోని లోక్ నాయక్ భవన్ లో జాతీయ కమిషన్ ఎస్టీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారికి ఫిర్యాదు పత్రాన్ని అందజేసిన గిరిజన సంఘాల నాయకులు గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ అశోక్ రాథోడ్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ బంజారా విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు ఫిర్యాదుకు స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ తక్షణమే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో సుధీర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృాఎహకల్ప మిల్లెట్ ఏ ఇస్లామీయ జామియా మసీద్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు చేసిన ప్రత్యేక ప్రార్ధనల్లో వారు పాల్గొన్నారు. అనంతరం వారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మిల్లెట్ ఏ ఇస్లామీయ జామియా మజీద్ కమిటీ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఖలీల్, కమిటీ సభ్యులు అబ్దుల్ సత్తార్, గౌసుద్దీన్, షేక్ వాజిద్, రెహమాన్, అబీద్, ముఖతర్, సిరాజ్, ఇస్మాయిల్, సోహెబ్, ఆసిఫ్, ఆఫ్తాబ్, నాయకులు కుమార్ రెడ్డి, సాంబాశివా రెడ్డి, బిక్షపతి, శివ, రమేష్, యువకులు ప్రవీణ్, చరణ్, మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృాఎద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కృాఎషి చేయాలనీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని ఆదర్శనగర్ కమిటీ హాల్ లో 126 డివిజన్, జగద్గిరిగుట్ట, 127 డివిజన్, రంగారెడ్డి నగర్ అధ్యక్షులకు, పార్టీ నాయకులకు ఏర్పాటు చేసిన జై బావు.. జై భీమ్.. జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జై బావు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా కాలనీలలో పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, మహిళ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మార్పును అందిపుచ్చుకోవాలి

## టెడ్ఎక్స్ వక్తల సూచన -గీతంలో విజయవంతంగా ముగిసిన టెడ్ఎక్స్ గీతం హైదరాబాద్-2025










హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మార్పు అనివార్యమని, దానిని అందివుచ్చుకుని వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని టెడ్ఎక్స్ వక్తలు సూచించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో టెడ్ఎక్స్ గీతం హైదరాబాద్ -2025ని గురువారం విజయవంతంగా నిర్వహించారు. విభిన్న రంగాల నుంచి విచ్చేసిన, అత్యంత విశిష్ట అతిథులు మార్పు గురించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకత్వం, విద్య, పాలన, మీడియా, ఆర్థిక శాస్త్రం, భావోద్వేగ మేధస్సుపై లోతైన అవగాహనను వక్తలు కల్పించి, ఆహూతులలో అర్థవంతమైన చర్చను లేవనెత్తారు. కేంద్ర మానవ వనరుల అభివృాఎద్ధి, రక్షణ శాఖల మాజీమంత్రి ఎం.ఎం.పల్లంరాజు టెడ్ టాక్స్ ను ప్రారంభిస్తూ, చిన్న వయస్సులోనే పిల్లలను స్వయం సమృాఎద్ధం చేయాలని,పాఠశాల విద్య నాణ్యతను పెంచాలని, నైతిక విలువలు, నీతి,పర్యావరణ స్పృాఎహను పాఠ్యాంశాలలో చేర్చాల్సిన తక్షణ ఆవశ్యకతపై ఆయన ఆకర్షణీయమైన ప్రసంగం చేశారు. విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించడం, ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, వ్యవస్థాపకుల మధ్య చురుకైన భాగస్వామ్యాలను పెంపొందించడం తప్పనిసరని ఆయన పేర్కొన్నారు. మేధో సంపత్తి, ఆవిష్కరణ లలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి పరిశోధనా పెట్టుబడులను గణనీయంగా పెంచాల్సిన ప్రాముఖ్యతను పల్లంరాజు నొక్కి చెప్పారు. న్యూస్ మొబైల్ వ్యవస్థాపకుడు, ఎడిటర్-ఇన్-చీఫ్, ప్రఖ్యాత పరిశోధనాత్మక జర్నలిస్టు, గ్లోబల్ ఫ్యాక్ట్ చెకర్ సౌరభ్ శుక్లా మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో జర్నలిజం అభివృాఎద్ధి చెందుతున్న అంశాన్ని ప్రస్తావించారు. సంచలనాత్మకత కంటే వాస్తవ ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన గీతం విద్యార్థులకు సూచించారు. బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని రూపొందించడంలో చారిత్రక అవగాహన పాత్రను సౌరబ్ నొక్కి చెప్పారు.ప్రఖ్యాత సెలబ్రిటీ యాంకర్, జర్నలిస్టు, కవయిత్రి, చలనచిత్ర విమర్శకురాలు అతికా ఫరూఖీ మాట్లాడుతూ, సినిమా సమాజంపై చూపే ప్రభావాన్ని, అది అందించే శక్తివంతమైన సందేశాలను వివిధ చిత్రాలను ఉదహరిస్తూ నొక్కి చెప్పారు. సినిమా టికెట్ కొనడం అంటే దానికి అనుకూలంగా ఓటు వేయడం లాంటిదని, చలన చిత్రాలను ప్రేక్షకులు శ్రద్ధగా చూడాలని, వినాలని సూచించారు. ఆలోచనా రహిత, బాధ్యతా రహిత చిత్రాలను తిరస్కరించాలని అతికా సూచించారు. ప్రజల అవగాహనను రూపొందించడంలో, సామాజిక మార్పును ప్రభావితం చేయడంలో మీడియా యొక్క పరివర్తన శక్తి గురించి ఆమె వివరించారు. ప్రముఖ ఆర్థికవేత్త, భారత 13వ ఆర్థిక కమిషన్ పూర్వ సలహాదారు డాక్టర్ రతిన్ రాయ్, జాతీయ పురోగతిని నడిపించడానికి ఆర్థిక పరివర్తన, స్థిరమైన వృాఎద్ధి, వ్యూహాత్మక విధాన రూపకల్పనపై విలువైన అవగాహనను కల్పించారు. ది లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్బు పరమేశ్వరన్ మాట్లాడుతూ, నిజమైన ఆవిష్కరణ అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించడంలో ఉందని, అర్థవంత మైన మార్పును సృాఎష్టించాలనే నిజాయితీ గల ఉద్దేశ్యంతో నడపబడుతుందని చెప్పారు. చిన్న ఆవిష్కరణలు కూడా గణనీయమైన ప్రభావానికి దారితీస్తాయని, పరిమితులకు అనుగుణంగా ఉండటం అన్ని ఆవిష్కరణల యొక్క ఆత్మగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు జాగ్రత్తగా సమన్వయం చేస్తూ, వక్తలు , ఇందు పాల్గొన్నవారికి సజావుగా, ప్రభావంతమైన అనుభవాన్ని అందించడానికి తోడ్పడ్డారు. ఈ టెడ్ఎక్స్ దార్శినిక నాయకులకు కొత్త ఆలోచనల ను పంచుకోవడానికి, తదుపరి తరానికి స్ఫూర్తిని చ్చేందుకు, ఆయా విభాగాలలో అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి తోడ్పడే అర్థవంతమైన వేదికగా నిలిచింది.

